అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 262 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 19 అక్టోబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

## రాజకీయ జన్మనిచ్చిన జిల్లాకు

# కేటీఆర్ వెన్నుపోటు..!



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో కేటీఆర్ అంటే పెద్దగా ఎవరికీ తెలియదు. ఉద్యమం ప్రారంభం అయ్యాక.. కేసీఆర్ తనయుడిగా ఆయన రాజకీయ అరంగేట్రం చేశారు. అప్పటి నుంచి ఆయనకు రాజకీయాల్లో తిరుగులేకుండా పోయింది. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన కేటీఆర్.. ఏ నియోజకవర్గం నుంచి బరిలో దిగాలో అయోమయం ఉండేది. దాంతో తన అమ్మమ్మ నియోజకవర్గం అయిన సిరిసిల్లను ఎంచుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేసినప్పటి నుంచి అదే నియోజకవర్గం నుంచి బరిలో దిగారు. అక్కడి నుంచే గెలిచి రెండు సార్లు మంత్రి అయ్యారు. అక్కడి నుంచే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచే ఓనమాలు నేర్చుకొని ఈ రోజు ఈ స్థాయికి చేరుకున్నారు. గత పదేళ్ల కాలంలో కేటీఆర్ తన సొంత నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానంటూ చాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో టాప్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎన్నో సందర్భాల్లో మాటఇచ్చారు. సరే.. ఆయన మాటలు ఎలా ఉన్నప్పటికీ అంతోఇంతో అభివృద్ధి చేశారనుకుందాం. కేటీఆర్ కూడా ప్రతీసారి 'నాకు నా తల్లి జన్మనిస్తే.. సిరిసిల్ల మాత్రం రాజకీయ జన్మనిచ్చింది' అని చెప్పుకొచ్చారు. అయితే.. ఆ నియోజకవర్గంలోనూ చాలా సందర్భాల్లో ప్రజల నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. అవినీతి అక్రమాలు జరుగుతున్నాయంటూ ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. తాజాగా.. తనకు రాజకీయ జన్మనిచ్చిన సిరిసిల్ల జిల్లాలో దళితులకు అన్యాయం చేశారు. రాజకీయ జన్మనిచ్చిన జిల్లాకు వెన్నుపోటు పొడిచారని సిరిసిల్లలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన దళితులు ఆందోళనకు దిగడం కలకలం రేపింది. సుమారు 50 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కోసం 10 ఎకరాల స్థలం కేటాయించింది. ఆ భూములను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి మంత్రి, ప్రస్తుత సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ లాక్కున్నాడు. డబుల్ బెడ్ రూంలు నిర్మించి ఇస్తామని వాటిని తీసేస్నున్నారు. . మొన్న కాటేపల్లి.. నిన్న ధర్మపురి.. అయితే.. ఆ భూమిలో నిర్మించిన డబుల్ బెడ్ రూంలను ఇస్తామని ఐదేళ్లుగా నాన్చుతున్నారు. తీరా వాటిని దళితులకు కాకుండా వేరే వారికి ఇచ్చారు. అప్పటి అధికారుల అండదండలతో మున్సిపల్ పాలకవర్గం వీటిని అమ్ముకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రీ సర్వే చేపించి తమకు ఇళ్లను అప్పగించాలని కోరారు. అదే సమయంలో కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నమ్మినందుకు నట్టేట ముంచారని ఆశేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మూసీ బాధితుల పక్షాన పోరాడుతున్న కేటీఆర్.. తన సొంత నియోజకవర్గంలో దళితులకు జరిగిన అన్యాయంపై ఏం మాట్లాడుతారని ఆసక్తి నెలకొంది.

## న్యాయం కోరితే రక్తం కళ్లజూస్తారా..

### గ్రూప్-1 అభ్యర్థుల మీద లాఠీ-చార్జిపై కేంద్ర మంత్రి సీరియస్



**అక్షరవిజేత హైదరాబాద్ :** గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని ఆందోళనకు దిగిన అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అభ్యర్థులు పలువురు కరీంనగర్‌లోని బండి సంజయ్ నివాసానికి వెళ్లి కలుసుకున్నారు. మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయడంలో తమకు సాయం చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రూప్స్ అభ్యర్థుల ఆందోళనకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణమని బండి సంజయ్ అన్నారు. న్యాయం కోరితే రక్తం కళ్లజూస్తారా అని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు జీవో 29 గొడ్డలి పెట్టు అని ఆయన వ్యాఖ్యానించారు. గ్రూప్ - 1 అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ -1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అశోక్ నగర్ నుంచి ఉద్యమం తెలంగాణ అంతా వ్యాపిస్తుందని హెచ్చరించారు. సమస్య తీవ్రం కాకముందే ప్రభుత్వం దిగిరావాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం అదేశాల మేరకు అశోక్ నగర్ వెళ్లి గ్రూప్-1 అభ్యర్థులను కలుసుకుంటానని చెప్పారు.

### షెడ్యూల్ ప్రకారమే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. దీంతో షెడ్యూల్ ప్రకారమే ఈ నెల 21 నుంచి యథావిధిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ సమర్థించింది. ప్రాథమిక కీలో తప్పులున్నాయనే పిటిషన్‌పై డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చింది. గ్రూప్-1 పరీక్షలపై దాఖలైన పిటిషన్లను అన్నింటినీ హైకోర్టు కొట్టి వేసింది.

## రేవంత్ రెడ్డి ఒక అపరిచితుడిలాగా మారిపోయాడు.. కేటీఆర్ విమర్శ



**అక్షరవిజేత హైదరాబాద్ :** మూసీ సుందరీకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో మాట మాట్లాడుతూ.. అపరిచితుడిలాగా మారిపోయాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మూసీ సుందరీకరణ చేస్తాం అని మొట్టమొదట చెప్పిందే రేవంత్ రెడ్డి.. కానీ నిన్న ప్రెస్ మీట్లో అసలు సుందరీకరణ మాట ఎక్కడి నుంచి వచ్చిందని అంటున్నాడని కేటీఆర్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో మూసీపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

రేవంత్ రెడ్డి ఒక రోజు సుందరీకరణ అంటాడు.. మరొక రోజు ప్రక్షాళన అంటాడు.. మరో రోజు పునరుజ్జీవం అంటాడు అని కేటీఆర్ తెలిపారు. మూసీ సుందరీకరణ అనే మాట మొట్టమొదటు వాడింది రేవంత్ రెడ్డి. గోపన్‌పల్లిలో మాట్లాడుతూ లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పారు. కానీ ఇవాళ ఆయన ఒక అపరిచితుడిలా మారారు. ఆయన నోట్లో నుంచి అబద్ధాలు వస్తున్నాయి. లక్షన్నర కోట్లు ఎవరు అన్నారని అంటుండు. నల్లగొండకు మంచినీళ్లు ఇస్తుంటే మీకు మనసున పడుతలేదా అంటున్నాడు. నల్లగొండ జిల్లా ప్రజలను రెచ్చగొడుతున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళన ఇష్టం లేదని మీరంటే ఖర్చు పెట్టిన రూ. 140 కోట్లు నా ఆస్తి అమ్మైన కడుతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రేవంత్ రెడ్డి అఫిడవిట్‌లో ఏమో రూ. 30 కోట్లే తన ఆస్తి అని చూపించాడు. మరి రూ. 140 కోట్లు తమ్ముడి స్వచ్ బయో కంపెనీ నుండి తేస్తాడా, బావమరిది అమృత్ కంపెనీ నుండి అమృతం ఏమైనా జుర్రుతాడా? అని కేటీఆర్ విమర్శించారు.

# ఎన్నెపల్లి చౌరస్తా యమా డేంజర్

-ప్రమాదాలకు నిలయంగా మారిన ఎన్నెపల్లి చౌరస్తా

-రోడ్డు కనిపించకుండా వెలిసిన పండ్ల షాపులు, కొబ్బరి బోండా బండి

-చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లి చౌరస్తా యమా డేంజర్ గా తయారైంది. ఎన్నెపల్లి చౌరస్తా పరిగి వెళ్లే రోడ్డులో పండ్ల షాపులు, కొబ్బరి బోండా షాపులు ఉండడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. మన్నెగూడ నుండి వికారాబాద్ వస్తున్న వాహనదారులు స్పీడ్ గా రావడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎన్నెపల్లి చౌరస్తాలో రోడ్డుకు అడ్డంగా వెలిసిన కొబ్బరి బోండా, పండ్ల షాపులు ఉండడంతో పరిగి రోడ్డు గుండా ఎన్నెపల్లి వెళ్లే వాహనదారులకు మన్నెగూడ నుండి వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ రోడ్డు గుండా నిత్యం వివిధ పాఠశాలలకు వెళ్లే బస్సులు వెళ్తూ ఉంటాయి. ఒకవేళ ప్రమాదం జరిగితే చిన్నచిన్న పిల్లలు ప్రమాదానికి గురికావాల్సి వస్తుంది. ప్రతిరోజు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే అధికారులు ఎన్నెపల్లి చౌరస్తా నుండి వెళ్లవలసి ఉంటుంది. ప్రమాదాలు జరిగితే కానీ అధికారులు పట్టించుకునే పాపాన పోయేటట్లు లేరని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి ప్రమాదాలకు నిలయమైన ఎన్నెపల్లి చౌరస్తాలో ఉన్న కొబ్బరి బోండా షాపును తొలగించాలని పలువురు కోరుకుంటున్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు, లబ్ధిదారుల ఎంపిక

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



అక్షర విజేత పటాన్చెరువు ప్రతి పేదవాడికి సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభించిందని.. పూర్తి పారదర్శకంగా కమిటీలు, లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని సంభందిత శాఖ అధికారులకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం విధివిధానాలపై ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం సూచించిన నిబంధనలకు అనుగుణంగా గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ కమిటీలు, వార్డ్ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. ఈ పథకం కింద ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు సొంతంగా ఖాళీగా జాగా ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నిరుపేదలకు జాగా లేకుంటే.. అధికారుల పరిశీలన తర్వాత వారి ఖాళీ స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో ఎట్టి పరిస్థితుల్లోనూ అవకతవకలు జరగడానికి వీలు లేదని ఆదేశించారు. త్వరలోనే ప్రభుత్వం లాంఛనంగా పథకాన్ని ప్రారంభించిన ఉందని తెలిపారు.

# ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల ఆన్లైన్ త్వరితగతిన పూర్తి చేయండి



అక్షర విజేత సిద్దిపేట కమిషనర్ అశ్రిత్ కుమార్ ఎల్ ఆర్ ఎస్ ఆన్లైన్ దరఖాస్తులకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఎల్ ఆర్ ఎస్ 2020 లేఅవుట్ రెగ్యులరైజేశన్ స్కీం దరఖాస్తులు పూర్తి చేయుటకుగాను మొదటగా 4 లాగిన్ లు తీసుకోవటం జరిగిందని కానీ ఇట్టి 4 లాగిన్ ల ద్వారా ఆన్లైన్ చేయుటకు ఎక్కువ సమయం పట్టడం మరియు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో త్వరితగతిన పూర్తి చేయుటకు మరో 29 లాగిన్ లను ప్రత్యేకంగా క్రియేట్ చేపించటం జరిగిందని ప్రస్తుతం మొత్తం 33 లాగిన్ లను ఆన్లైన్ కొరకు క్రియేట్ చేయటం జరిగిందన్నారు. మొత్తం 32533 పెండింగ్ లో ఉన్నటువంటి దరఖాస్తులను ఒక్కొక్కరికి 1000 దరఖాస్తులను పూర్తి చేయుటకు గాను కమిషనర్ గారు అదేశించటం జరిగింది. ఎవరికైతే లాగిన్ లు వచ్చాయో వారందరితో సమావేశం నిర్వహించి అందరి ఫోన్ లలో యాప్ డౌన్ లోడ్ చేపించి యాప్ ద్వారా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఆన్లైన్ చేయు విధానాన్ని వారికి సమావేశం ద్వారా వివరించటం జరిగింది. మరియు ఏదైనా సమస్య అనిపించినా సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆన్లైన్ చేయు సమయంలో ఎలాంటి స్థలాలను ఆన్లైన్ నమోదు చేయాలి ఎలాంటివి చేయకూడదు అనగా నిషేధిత సర్వే నంబర్ స్థలాలు అనే వివరాలు సైతం వారికి వివరించి ఆన్లైన్ చేయు వివరాల గురించి వారికి అవగాహన కల్పించటం జరిగింది. సమావేశంలో వందనం సిపిఓ, నస్రీన్ భాను టి పి ఓ , స్రవంతి టి పి ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేదవరంపల్లి రైతులందరికీ సమన్యాయం చేయాలి

## -గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాడపతి వీరేశం



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి పంట నష్టం పరిహారం చెల్లింపు విషయంలో సంబంధిత అధికారులు సమన్యాయం పాటించాలని మైలార్దేదవరంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాడపతి వీరేశం అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని మైలార్దేదవరంపల్లి గ్రామంలమ ఆయన మీడియాలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వరద ప్రభావం కారణంగా పంట పూర్తిగా నష్టపోయిన రైతులందరికీ సంబంధించిన వ్యవసాయ అధికారులు మైలార్దేదవరంపల్లి గ్రామానికి వచ్చి ఎక్కువ వరద ప్రభావం కారణంగా పంటమ నష్టపోయిన రైతులందరికీ పంట నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో గల కొందరు పలుకుబడి రైతులు వరదబాధిత పంట నష్టపరిహారం రైతుల జాబితాను వ్యవసాయాధికారులతో కుమ్మక్కై జాబితా తయారు చేశారని మాడపతి వీరేశం ఆరోపించారు. వ్యవసాయాధికారులు మైలార్దేదవరంపల్లి గ్రామానికి వచ్చి ఏ ఏ రైతు తీవ్ర వర్షం కారణంగా పంట ఎంత నష్టపోయిందో పరిశీలించి నష్టపరిహారం అంచనా వేయాలని ఆయన సూచించారు. గ్రామంలోని మందులు, ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణం యజమానులు తమకు అనుకూలమైన రైతుల పేర్లు రాసి పంట నష్టపరిహారం ఇప్పించడంలో వ్యవసాయాధికారుల తీరు సందేహాస్పదంగా ఉందని మాడపతి వీరేశం ధ్వజమెత్తారు. మండల వ్యవసాయాధికారిణి, నియోజకవర్గ వ్యవసాయాధికారికి మాడపతి వీరేశంకు జరిగిన అన్యాయాన్ని గురించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా స్పందన కరువయ్యిందని మాడపతి వీరేశం ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ముందు పంట నష్టపరిహారం అంతనా వేసే విషయంలో గ్రామంలో చాటింపు చేసి ఎవరెవరి రైతుల పంట నష్టం జరిఖిందో పరిశీలించి జాబితా తయారు చేయాలని ఆయన సూచించారు.

# విద్యుత్ షాక్ తో ఎండి నజీరోద్దీన్ గేదె మృతి

-గేద విలువ సుమారు లక్ష రూపాయలు

-గేదె పాలు అమ్మి జీవనం గడుపు కొనేవాడిని

-ప్రభుత్వం తమను ఆదుకోవాలి

-బాధితుడు ఎండి నజీరోద్దీన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ మండల పరిధిలోని సర్పన్ పల్లి గ్రామానికి చెందిన ఎండి నజీరోద్దీన్ గేదె శుక్రవారం విద్యుత్ షాక్ తో మృతి చెందిందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. వర్షం పడడంతో విద్యుత్ షాక్ తో తమ గేదె మృతి చెందిందని ఆయన అన్నారు. గేదె విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని, పాలు అమ్మి జీవనం గడుపుకునేవాడినని అన్నారు. ప్రభుత్వం తమకు ఆదుకోవాలని నజరోద్దీన్ కన్నీరు మున్నీరు పెట్టుకున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వం తరఫున తమను ఆదుకోవాలని ఆయన మీడియా ముఖంగా తెలియజేశారు.

## లీడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో

# 10 రూపాయల కాయిన్స్ మేళ



అక్షర విజేత సిద్దిపేట ఇందులో భాగంగా సిద్దిపేట్ రైతు బజార్ నందు యూనియన్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ వారు 1 లక్ష రూపాయలకు సరిపడా 10 రూపాయల కాయిన్స్ లను డిట్రిభ్యుట్ చేయడం జరిగింది అలాగే యూబీఐ & ఎస్ బి ఐ వారు ఒక లక్ష రూపాయలు పది రూపాయల కాయిన్స్ లను దుద్దెడ టోల్ ప్లాజా నందు డిట్రిభ్యుట్ చేయడం జరిగింది. పట్టణ ప్రజలకు తెలియపరచడం. ఏమనగా 10 రూపాయలు కాయిన్స్ చెల్లుబాటు లేదని ప్రజలో అపోహలో వదిలి వారు పది రూపాయలు కాయిన్స్తో లావాదేవీలు జరుపుకోవాలని.

?10 కాయిన్స్ సద్వినియోగం చేసుకోవాలని తెలుపరుచడం జరిగింది. ఇందులో ఎల్ డి ఎం. బి. హరిబాబు మరియు యూబీఐ తరఫున చీఫ్ మేనేజర్ సురేష్. ఎస్ బి ఐ తరఫున రవి, టోల్ ప్లాజా మేనేజర్ అశోక్ రెడ్డి మరియు రైతు బజార్ ఈవో ప్రభాకర్ పాల్గొనడం జరిగింది.

# బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన



అక్షర విజేత సిద్దిపేట బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విశేష స్పందన వస్తుందని బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తోడుపునూరి వెంకటేశం తెలిపారు.మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం సిద్దిపేట పట్టణంలో శివాజినగర్, భారత్ నగర్, ఎన్సాన్ పల్లి రోడ్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. యువత, మహిళలు పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు. కేంద్రంలో బీజేపీ మూడవ సారి అధికారం రావడం, ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో దూసుక పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షులు వెంకట్ పుల్లూరి, లక్కరసు కృష్ణ , బోదాసు కనకరాజు, తాటోజీ వేణు తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర నిర్మల్ జిల్లా:– బాసర మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,,షాది ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే. రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ 63 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే.రామారావ్ పటేల్ చేతుల మీదుగా పంపిణి చేశారు.ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు.సతీష్ రావు, మమ్మాయి.రమేష్.మాజీ.జెడ్ పిటీసీ.రాజేశ్వర్, సాప్లి.రమేష్,విశ్వనాథ్ పటేల్, సాయినాథ్.తహసీల్దార్.పవన్ చంద్ర,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని భూపాలపల్లి పట్టణ, రూరల్ మండలంతో పాటు గణపురం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 52 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.36 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జీఎస్సార్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుందని తెలిపారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపరచుకోవాలని సూచించారు.

# ఆత్మీయ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర యువజననాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి .



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పెద్దకోమటిపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు బాబాయి కీ.శే గడ్డం కొమురయ్య మరియు అదే విధంగా వారి తాత గారు కీ.శే గడ్డం మొండయ్య మరణించగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి

వారి వెంట గౌడ సంఘం ప్రెసిడెంట్ మెరుగు బిక్షపతి. బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉడుత కొమురయ్య, మంద పద్మయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళా శిశుకేంద్రంలో మౌలిక వసతుల కల్పన - ఎమ్మెల్యే కవ్వంపల్లి.



అక్షరవిజేత, మానకొండూర్: ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశుకేంద్రం మహిళా ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించినట్టు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు శుక్రవారం ఉదయం మహిళా శిశుకేంద్రాన్ని ఆయన సందర్శించారు

ఈ సందర్భంగా అధికారులతో కలిసి ప్రాంగణంలోని భవనాలను ఇటీవల చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ మహిళా శిశుకేంద్రంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా వసతి గృహం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు ఇందుకు సంబంధించిన అంచనాలను వెంటనే తయారు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు అంచనాలను అందజేస్తే ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక ఇంజినీర్ అనితా సింగ్నాథ్ సీనియర్ అసిస్టెంట్ సుధా అకౌంటెంట్ రాజా కిషన్ రెడ్డి వార్డెన్లు రేణుక తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీఏ విద్యార్థిని సమతకు ఎమ్మెల్యే కవ్వంపల్లి చేయూత



అక్షరవిజేత, మానకొండూర్: తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సాయబ్ పల్లెకు చెందిన ఎంబీఏ విద్యార్థిని కామెర సమతకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్థికంగా చేయూతనందించారు నేతకాని సామాజికవర్గానికి చెందిన కామెర సంపత్ కుమార్తె సమతను కరీంనగర్ లోని నిగమా కళాశాలలో ఎంబీఏ చదివిస్తున్నాడు అయితే ఫీజులు కట్టలేని పరిస్థితిలో కాలేజీ మానేసింది కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం క్యాంపు కార్యాలయానికి పిలిపించి ప్రథమ సంవత్సరానికి సంబంధించిన ఫీజు మొత్తాన్ని చెక్ రూపంలో సమతకు అందజేశారు

ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి తిరుమల్ రెడ్డి కొండల్ రెడ్డి జి రాజేందర్ రెడ్డి టి రాజేందర్ రెడ్డి డాక్టర్ లక్ష్మణ్ కొత్త తిరుపతిరెడ్డి ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అబ్బ బాబోయ్ పల్టీ కొట్టాల్సిందే...!!

### –అకాల వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు



అక్షర విజేత మరిపెడ:– మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుండెపుడి నుంచి బురహాన్ పురం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు గ్రామంలో పెద్ద చెరువు అలుగు పోయడంతో రోడ్డు కొట్టుకుపోయి గుంతల మాయంగా మారింది స్కూలుకు వెళ్లే పిల్లలు సైకిల్ మీద వెళుతుండగా ప్రతిరోజు ఒకరు లేదా ఇద్దరు పిల్లలు గుంతల పడుతూనే ఉన్నారు. అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బురహాన్ పురం వెళ్లాలి అంటే మరిపెడ మీదిగా వెళ్ళవలసి వస్తుంది అని అంటున్నారు. గ్రామానికి ఇన్చార్జి కార్యదర్శి నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులు ఎక్కడివి అక్కడే ఎప్పుడు వస్తుండో ఎప్పుడు వెళ్తుండో తెలియని పరిస్థితి నెలకొంది అని ప్రజలు అంటున్నారు.

# మినిస్టర్ కాదు.. నిరుద్యోగులకు న్యాయం చేయడమే నాకు ముఖ్యం

### – కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



అక్షరవిజేత, కరీంనగర్: జనంలో రేవంత్?కు వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు గ్రూప్ వన్ అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు గ్రూప్ వన్ అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు ప్రభుత్వం దుర్మార్గంగా రాక్షసంగా వ్యవహారిస్తోందని ధ్వజమెత్తారు

హైడ్రా మూసీ గ్రూప్–1 విషయంలో జాగ్రత్త పడకపోతే రేవంత్ రెడ్డికు చిక్కులు తప్పవని బండి సంజయ్ అన్నారు జనంలో రేవంత్?కు వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని అన్నారు గ్రూప్–1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు గ్రూప్–1 అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు ప్రభుత్వం దుర్మార్గంగా రాక్షసంగా వ్యవహారిస్తోందని బండి సంజయ్ ధ్వజమెత్తారు విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం దారుణమని అన్నారు ప్రభుత్వానిది చిల్లర నిర్ణయమని పేదల పొట్ట కొడుతారా అని బండి సంజయ్ మండిపడ్డారు గ్రూప్–1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరారు విద్యార్థుల బతుకులను నాశనం చేస్తారా అని నిలదీశారు రాత్రంతా లాటీ చేస్తారా మీకు కేసీఆర్?కు తేడా ఏంటీ అని బండి సంజయ్ ప్రశ్నించారు 15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటారా ఇంతకంటే సిగ్గు ఉంటుందా కేసీఆర్ దారిలోనే మీరూ వెళ్తారా అని కేసీఆర్ రేవంత్ రెడ్డి దొందూ దొందే మాజీ మంత్రి కేటీఆర్?కు కొంచెమన్నా సిగ్గుందా గ్రూప్–1 ఉద్యోగులకు బ్రాండ్ అంబాసిడర్ లాగా ఫోజ్ ఇస్తున్నావా 30 లక్షల నిరుద్యోగుల ఉసురు కేసీఆర్?కే తగులుతుంది కేసీఆర్ కేటీఆర్?లను ఎవరూ నమ్మరు నేనూ అశోక్ నగ?ర్?కు వెళ్తా నిరుద్యోగుల కంటే నాకు కేంద్ర మంత్రి పదవి ఎక్కువ కాదు అని బండి సంజయ్ అన్నారు.

## క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించిన

# నరసింహ గ్రానైట్స్ అధినేత జూపల్లి .సింగయ్య

**అక్షర విజేత వే మవరం** ఈనెల 19, 20, 21 తేదీన అనంతపురంలో జరిగేటువంటి 43వ సీనియర్ బాల బాలికల రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు బాపట్ల జిల్లా షూటింగ్ బాల్ జట్టు పాల్గొంటున్నంగా నరసింహ గ్రానైట్స్ వేమవరం అధినేత అయినటువంటి జూపల్లి. సింగయ్య క్రీడాకారులకు క్రీడా దుస్తులు సహాయం చేసి తన మంచితనాన్ని చాటుకున్నాడు. క్రీడలు ఆడటం వలన శారీరిక మానసిక ఉల్లాసానికి ఎంతో మంచిదని క్రీడాకారులకు తమ వంతు సాయం ఎప్పుడు ఉంటుంది అని తెలియజేశారు..

# మాయమైన హరితహారం మొక్కలు

### -ఎదిగిన చెట్లును నరికివేత





**అక్షర విజేత కొండపాక** పచ్చదనం కోసం హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకి ఇరువైపున మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెద్దగా చేశారు. అలాంటి పెద్దగా పెరిగిన మొక్కలను కొంతమంది స్వార్ధానికి నరికివేసిన వైనం కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారి పక్కన చోటుచేసుకుంది. ఫారెస్ట్ అధికారులు గతంలో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ వచ్చారు. తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారి పక్కన భూ యజమానులు వారి అవసరాల కోసం సుమారు పదికి పైగా చెట్లను నరికివేసి ఏర్పడకుండా మట్టి పోశారు. ఈ విషయమై ఫారెస్ట్ సెక్షన్ అధికారి రమేష్ ను వివరణ కోరగా విచారణచేపడతామని తెలిపాడు.

# పలు దేవాలయంలో హుండీలను ఎత్తుకెళ్లిన దొంగలు



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలం పలు గ్రామాల్లోని దేవాలయాల్లో గురువారం రాత్రి చోరీ జరిగింది. కొండపాక రుద్రేశ్వరాలయం లో గుర్తుతెలియని దుండగులు గల్ల పెట్టెను పగలగొట్టే ప్రయత్నం చేసి రాకపోయేసరికి కానుకల హుండీని కొంత దూరం తీసుకెళ్లి చెరువు కట్ట చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లారు. అలాగే రవీంద్ర నగర్ హనుమాన్ దేవాలయం కానుకల హుండీ తీసుకెళ్లి పగులగొట్టి అందులోనే డబ్బును తీసుకొని కొద్ది దూరంలో పొదల్లో వేశారు. అంకిరెడ్డిపల్లి ఎల్లమ్మ దేవాలయం లో చొరబడి కానుకల హుండీ పగలగొట్టి డబ్బులను తీసుకెళ్లారు.




# ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చెయ్యాలి

### -ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ళ నరేష్



**అక్షర విజేత:చిగురుమామిడి:** నవంబర్ 3 తేదిన హైదరాబాద్ లో నిర్వహించబోయే ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ధర్మసామాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని అంబేద్కర్ కూడలి వద్ద మహా సమ్మేళనం కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ పీడీత ప్రజల ఆత్మగౌరవం అధికారం కోసం అగ్రకుల భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేయడానికి

2023 మార్చి 15వ తారీఖున ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. ఇప్పటికీ అనగారిన వర్గాల ప్రజలకు విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు అనే మౌలిక అంశాలు ఎక్కడ అందడం లేదన్నారు.అణగారిన వర్గాల జీవితాలు మార్చడానికి ధర్మసమాజ్ పార్టీ అనే రాజకీయ వేదిక ఏర్పడిందని తెలిపారు.పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్తు కార్యాచరణ కోసం ధర్మసమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని నిర్వహించబోతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు విధిగా కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. మహా సమ్మేళనం అనంతరం భారీ సామాజిక పోరాటానికి పార్టీ సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అన్నారం బాబు,గాజుల రవి, జిల్లాల సురేష్, సందీప్ రవితేజ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించి ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షర విజేత గద్వాల్** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం స్థానం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్నీలి శ్రీనివాస్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాజీ



ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కే సి లతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ గ్రంథాలయ చైర్మన్ పదవి రాజకీయ పదవి కాదని బాధ్యతతో కూడుకున్న సమాజానికి సేవ చేసే పదవి అని విద్యార్థులను పోటీ పరీక్షల వైపు మళ్లించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు ప్రాజెక్టు ల పై ప్రత్యేక దృష్టి వున్నదని,జూరాల, నెట్టంపాడు ,భీమా, తుమ్మిల్ల, గట్టు ఎత్తిపోతల పథకాల పై రేవంత్ రెడ్డి వ్యవసాయానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు.

అధికారం లోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించామని సుమారు వంద కోట్ల మహిళలు ఇప్పటివరకు ప్రయాణం చేశారని ఆయన తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రాని వారు స్థానిక కార్యాలయం లో దరఖాస్తులు ఇవ్వాలని ప్రజలకు కోరారు.

ఎన్నికల హామీ లో రెండు లక్షల లోపు వ్యవసాయ రుణం చేస్తామన్న హామీ ఇప్పటికీ కట్టుబడి వున్నామని,ప్రతిపక్షాలు అనవసర అసత్య ప్రచారం చేస్తున్నాయని రైతులు రెండు లక్షల పైన వున్న కూడా రెండు లక్షల వరకు చేసి చూపెడుతామని మంత్రి తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తూచ తప్పకుండా అములు చేసి చూపెడుతామని అన్నారు.

త్వరలోనే బీసీ కుల గణన చేపడుతున్నామని బీసీ లకు స్థానిక ఎన్నికల్లో లాభం చేకూరుతుందని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాలను ప్రతి కార్యకర్త తిప్పికొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. సరిత మాట్లాడుతూ గ్రంథాలయ చైర్మన్ పదవి బలహీనవర్గాలకు రావడం కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన నేడు బలహీన వర్గాలకు చెందిన గ్రంథాలయ చైర్మన్ గా నియమించడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని ఆమె అన్నారు. నూతన గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ తనకి ఈ ఉన్నతమైన పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో శంకర్, మధుబాబు, ఆనంద్, ఇస్సాక్, సీతారాం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్

# ఎంబ్రాయిడరీ శిక్షణ : నాబార్డ్ సీఈవో.



**అక్షరవిజేత తిరుమలాయపాలెం** స్వయం శక్తితో ఆర్థికంగా మహిళలు రాణించాలని వంట ఇంటికే పరిమితం కాకుండా కుటుంబానికి ఆర్థిక సహకరించడానికి మహిళలు స్వశక్తితో ఎదగాలని రైతు ఉత్పత్తిదారుల సంఘం నాబార్డు సాయి స్వచ్ఛంద సంస్థ సీఈవో ఇమడపాక వెంకన్న అన్నారు.

మండలం లోని బచ్చోడు గ్రామంలో మహిళలకు ఉచిత శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించరు మగ్గం వర్క్. ఎంబ్రాయిడరీ తోపాటు ఇతర టెక్నాలజీతో ఆర్థికంగా ఎదగడం కోసం ఈరోజు బచ్చోడు గ్రామాన్ని ఎంపిక చేసి విడతల వారీగా ట్రైనింగ్ ఇవ్వటానికి సాయి సంస్థ నాబార్డ్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

శిక్షణ పూర్తయిన మహిళలకు ఉచితంగా సామాగ్రిని కంప్యూటర్లు ఇచ్చి 20 రోజులపాటు శిక్షణతో పాటు మధ్యాహ్నం ఫలహారం ఏర్పాటు చేయడం జరుగుతుందని శిక్షణ తీసుకుంటున్న మహిళలకు రోజుకి 50 రూపాయలు చొప్పున గౌరవ వేతనం కూడా నాబార్డు అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వారన్నారు.

ఈ కార్యక్రమంలో బచ్చోడు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నాబార్డ్ మాజీ చైర్మన్ తిమ్మిడి హనుమంతరావు. సీఈవోలు శిరీష. సైదులు. ట్రైనింగ్ మాస్టర్ రాజు. శిక్షణ తీసుకుంటున్న మహిళలు తోట శశికళ. తిమ్మిడి స్పందన. గోపగాని శ్రావణి. అంగిరేకుల మల్లేశ్వరి. గుజ్జ బిందు. అంగిరేకుల ఉమా. ధరావత్ కవిత.



గొర్రెపాటి రేణుక. గుజ్జ అనూష. నీరుడు ఉమామహేశ్వరి. పల్లె యామిని. సుంకరి సత్యనారాయణ. నీరుడు ఉదయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్



అక్షర విజేత సిద్దిపేట ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి.డయల్ 100 కాల్ కు వెంటనే రెస్పాండ్ కావాలి.ఏ సంఘటన జరిగినా తప్పకుండా ఎస్ఐ సందర్శించాలి.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి.విపిఓ వ్యవస్థను మరింత బలపరచాలి

ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లతో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించాలి.ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి.ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలి.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.అధికారులు సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలి విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి.ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని సిద్దిపేట ఏసీపీకి సూచించారు.ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు.అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల గురించి మరియు ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.

గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని తెలిపారు. గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలు తెలుసుకోవాలని సూచించారు. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలనిసూచించారు.

నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. సిబ్బంది యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు.స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సంబంధిత వ్యాపారులు ప్రజా ప్రతి నిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, మరియు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహించే సిబ్బంది గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేశారు ప్రతి సమాచారాన్ని ఆన్లైన్ చేయాలని సూచించారు.

సీసీటీఎన్ఎస్ లో డాటా ను ఏ రోజు కా రోజు అప్డేట్ చేయాలని సూచించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా డిస్పోజల్ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. సిద్దిపేట రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ మరియు సిడి ఫైల్స్ ను పరిశీలించారు పెండింగ్ ఉన్న కేసులను త్వరగా చార్జ్ షీట్ వేయాలని సిఐ కి సూచించారు. సర్కిల్ కార్యాలయ రికార్డ్స్ మైంటైన్ చేస్తున్నారని రూరల్ సీఐ శీను మరియు కార్యాలయ సిబ్బందిని అభినందించారు.

సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఫిర్యాదుదారుడు సర్కిల్ కార్యాలయానికి రాగా ఏం జరిగింది ఎందుకు వచ్చారని వివరాలు కనుక్కొని అతని సమస్యను వెంటనే పరిష్కరించాలని సిద్దిపేట రూరల్ సీఐ కి సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి, మరియు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిద్దిపేట రూరల్ సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన చట్టాల గురించి అవగాహన కార్యక్రమం




అక్షర విజేత సిద్దిపేట చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా శుక్రవారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ అస్మా ఫాతిమా, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రికి ఘన స్వాగతం



అక్షర విజేత అలంపూర్ జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్ నీలి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారానికి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మాజీ ఎమ్మెల్యే ఎ ఐ సి సి కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ దీపక్ ప్రజ్ఞ, అలంపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ జోగుల రవి,ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుటాన్ దొడ్డి వెంకటేష్ , మునగాల మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి , శ్యాంసుందర్రావు , యాక్తాపురం ఆదాము , మద్దిలేటి , అంజి, రాంప్రసాద్, పరశురాముడు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంత్రి సతీమణికి ఘన స్వాగతం



అక్షర విజేత అలంపూర్ అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర దేవాలయాలను శుక్రవారం దర్శించుకోవడానికి విచ్చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి కి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సతీమణి మహాలక్ష్మి , అలంపూర్ టెంపుల్ డైరెక్టర్ సరస్వతి, మునగాల మాజీ సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 9 మందికి 18.500/-వేల రూపాయలు జరిమానా

అక్షర విజేత సిద్దిపేట సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి ? 18,500/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# విద్యుత్ సరఫరా లో అంతరాయం




అక్షర విజేత: చిగురుమామిడి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పరిధిలోని పలు సబ్ స్టేషన్ లో శనివారం రోజున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని చిగురుమామిడి ఏ.ఈ ప్రకాశం ఒక ప్రకటనలో తెలియజేశారు.చిగురుమామిడి, ముల్కనూర్, రేకొండ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తులు నిర్వహించడం వల్ల ఆయా సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ కు సహకరించాలని ఏ.ఈ కోరారు

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి

– ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.





అక్షరవిజేత, మానకొండూరు: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు
శుక్రవారం మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ ఝా తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయదారులంటే అప్పుల్లో మునిగిపోయిన వారని అందరూ అనుకుంటున్నారని ఆ పరిస్థితి నుంచి రైతులను గట్టెక్కించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు అంతేకాకుండా సన్నవడ్లకు రూ 500 బోనస్ ఇస్తుందని అన్నారు ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చు పెట్టాలని రైతులకు సూచించారు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలన్నారు రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా తాలు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధన జరగాలి

–జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు





అక్షర విజేత, గోపాలపురం గోపాలపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించిన డిఈఓ వాసుదేవరావు.

ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డీఈవో.

పలు రికార్డులు పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో మెను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులకు బోధన జరగాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. తరగతి గదులు, స్కూల్ రికార్డులను డీఈఓ పరిశీలించారు స్కూల్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉండడం వల్ల స్కూల్ విడిచిపెట్టినప్పుడు విద్యార్థులు నడిచి వెళ్ళే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డీఈఓ వెంట ఎంఈఓ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# రైతులశ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



అక్షరవిజేత, మానకొండూర్: రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు శు క్రవారం మండలంలోని గంగిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన 150 మెట్రిక్ టన్నుల ప్రాథమిక సహకార పరపతి సంఘం గోదామును ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు నడుస్తున్న తరుణంలో రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని అన్నారు ప్రజలకు మహిళలకు గత ప్రభుత్వం చేయలేని పనులను ఈ సర్కారు చేసిందని గుర్తు చేశారు ముఖ్యమంత్రి రైతుబిడ్డ కనుక రైతుకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు సంఘాల అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నాడని అన్నారు పంట కోసేందుకు సిద్ధంగా ఉన్న రైతులకు ముఖ్యమంత్రి ఒక శు భవార్త అందజేశారని అన్నారు వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు తెల్ల రేషన్ కార్డుల వారికి ప్రభుత్వం జనవరి నుండి సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన కొన్ని వాగ్దానాలు వెనుక ముందు అవుతున్నాయని అన్నారు రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ముందు నడుస్తుందని అన్నారు గంగిపల్లి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు
ఈ కార్యక్రమంలో సహకార సంఘం సంఘాల అధ్యక్షులు పాలకవర్గం రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ ట్రైనింగ్ ఆధునాతన కోర్సులలో ప్రవేశల కోసం దరఖాస్తు ఆహ్వానం



అక్షర విజేత సిద్దిపేట శుక్రవారం హైదరాబాద్ నుండి కార్మిక,ఉపాధి కల్పన, శిక్షణ మరియు ఫ్యాక్టరీస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ ఆ శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటిఐ ప్రిన్సిపాల్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఐడిఓసి కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలు ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ తెలిపారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు ఏటీసీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఉపాధి ఉన్న కోర్సులను అధ్యయనం చేసి అడ్వాన్స్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు.

ఈ నెల 31వ తేది వరకు అడ్మిషన్లు కు గడువు పెంచినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి ఫ్లై లో కుంకునూర్ పల్లి ఐటిఐ ని అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ గా మార్చి నూతనంగా మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్,ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యుసింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిసైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ మెకానికల్,అడ్వాన్స్ సిఎన్సి మేషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ వంటి ఆరు అధునాతన కోర్స్ లను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. యువతకు వృత్తిపరమైన అవకాశాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బహుళ సంస్థల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధునాతన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కేంద్రాలు వృత్తి శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయని 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు.

ఈ కేంద్రాల్లో నిర్వహించబడే శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాథమిక ఆవశ్యకతల నుంచి ప్రారంభించి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఆధునాతన కోర్సులలో ప్రవేశలకోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఏటిసి కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు డిఆర్డిఓను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు.జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు 172 మంది విద్యార్థులను ఏటిసి కేంద్రాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కుకునూర్ పల్లి ఏటిసి ప్రిన్సిపాల్ వెంకటరమణను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఉపాధికల్పనాధికారి రాఘవేందర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షలకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు



అక్షర విజేత సిద్దిపేట నవంబర్ 17, 18 తేదీల్లో జరగనున్న గ్రూప్ 3 పరీక్షల కొరకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు జరగాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి గ్రూప్ 2, 3 పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 మరియు డిసెంబర్ 15న గ్రూప్ 2 పరీక్ష కొరకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు జరగాలని ఆయన పేర్కొన్నారు. ఇందుకు రీజనల్ కో ఆర్డినేటర్లు, పోలీస్ నోడల్ అధికారులను నియమించాలని, వివిధ శాఖల ద్వారా అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. స్ట్రాంగ్ రూం కొరకు జిల్లాలోని ట్రెజరీ, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఇన్సిస్ట్యూషన్లనో అనువైన కేంద్రాలను గుర్తించాలని అదేవిధంగా పరీక్షా కేంద్రాలను పరీక్షించి అక్కడి పరిస్థితులను గురించి నివేదిక అందించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎటువంటి సంఘటనలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ, జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు 13500 మంది అభ్యర్థుల కొరకు 37 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, స్ట్రాంగ్ రూంను కూడా గుర్తించడం జరిగిందని, జిల్లాలో గ్రూప్ 3, గ్రూప్ 2 పరీక్షలను పగడ్భాందిగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఏసీపీ మధు, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దీపావళికి డీఏలు ఇవ్వకపోతే ఇక ఉద్యమమే : ఏంఏ ఖాద్రీ.



**అక్షరవిజేత, కరీంనగర్:** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన 4 డీఏలను దీపావళి పండుగ సందర్భంగా తక్షణమే ప్రకటించాలని లేని ఎడల ఉద్యమించాల్సి వస్తుందని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాద్రీ ఒక ప్రకటనలో తెలిపారు

ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ గత సంవత్సరం 2022 జులై నుంచి 2024 జనవరి వరకు మొత్తం 4 డీఏలు బకాయిలు ఉండగా కేంద్ర ప్రభుత్వం మరో డీఏ 3'/, ను కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది వెంటనే మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అనుసరించిడం లేదో అర్థం కావట్లేదున్నారు ఇప్పుడైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా పెండింగ్ లో ఉన్న 5 డీఏలు ఇచ్చి సప్లిమెంటరీ బిల్లులు సరెండర్ మెడికల్ బిల్లులు జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ పేమెంట్ లోన్లు సకాలంలో వచ్చేటట్లు వెంటనే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలపైన తగు నిర్ణయాలు తీసుకోని అమలు చేయాలని అన్నారు గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను పెడచెవిన పెట్టిందనే విషయం ఈ ప్రభుత్వానికి బాగా తెలుసని అన్నారు ఆ పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా వెంటనే స్పందించి తగు నిర్ణయాలు తీసుకొని ఒక నిర్దిష్ట కాలపరిమితిలో ఇచ్చేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలపై దృష్టి సారించి సగటు ఉద్యోగికి లాభం చేకూరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# కోరుట్ల లో గణేష్ నవదుర్గా మండలి ఆద్వర్యంలో ఘనంగా 'పౌర్ణమి పూజ



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** కోరుట్ల గణేష్ నవదుర్గా మండలి ఆద్వర్యంలో జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో గురువారం సాయంత్రం ఘనంగా 'పౌర్ణమి పూజ' నిర్వహించారు.

గణేష్ నవదుర్గా మండలి ఆద్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో నిర్వహించిన దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సహకరించిన దాతలు, పాత్రికేయ మిత్రులను ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారి ఓడి బియ్యంతో అన్నప్రసాదం వితరణ జరిపారు.

ఈ సందర్భంగా గణేష్ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం కోజాగిరి పౌర్ణమి సందర్భంగా 'పౌర్ణమి పూజ' నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఉత్సవాలకు సహకరించిన దాతలు, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, సహాయ కార్యదర్శి పోతని రాజేశం, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, సభ్యులు కటుకం గంగారాం, సంకు అశోక్, కస్తూరి రాజేశ్వర్, గాజుల రమేష్, వేముల నందీశ్వర్, కార్తీక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షాలతో పత్తి పంట నష్టపోయిన రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**అక్షర విజేత నర్సంపేట**/ నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలు నల్లబెల్లి ,ఖానాపూర్, నెక్కొండా మండలాల్లో అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం కురుస్తున్న వర్షాలతో తెలంగాణ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారు

70% పడిపోయినా పత్తి దిగుబడి సమీక్ష జరుపని ప్రజాప్రతినిదులు,అధికారులు. రైతులు పెట్టుబడి పెట్టి నిత్యం శ్రమించిన కనీసం పెట్టిన పెట్టుబడి కి సరిపడ కూడా దిగుబడి రావడం లేదు ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం లేదు. రైతులకు పెట్టుబడి సాయంగా రావలసిన రైతు భరోసా రావడం లేదు సగం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగక రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. రైతులకు పండించిన అన్ని పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి రైతులకు బోనస్ అందివ్వడం లేదు ఇప్పటికీ సీసీఐ కేంద్రాలు ప్రారంభించకపోవడం వచ్చిన కాస్త దిగుబడి కూడా ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది. పత్తి పంట నష్టపోయిన రైతులకు కచ్చితంగా నష్టపరిహారాన్ని చెల్లించాలని దీనిపై



రైతుల పక్షాన సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేస్తాం రైతులను సైతం పోరాటాలకు సిద్ధం చేస్తాం ప్రభుత్వం వెంటనే స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుఒడిసిమ్స్ ఛైర్మెన్, పిఎసిఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీ, జ్పీటీసి లు ,ఎంపిటిసి, సర్పంచ్ లు,క్లస్టర్ బాధ్యతలు రైతు సంఘం నేతలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

### -కాంగ్రెస్ నాయకులు ప్రజా పండరి డిమాండ్



**అక్షర విజేత నిజాంసాగర్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ మొదటి విడతలో ఒక స్కూల్ జుక్కల్ నియోజకవర్గంనకు కేటాయించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి జుక్కల్ నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.ఈ విషయమై శుక్రవారం నిజాంసాగర్ మండలంలోని మాగి గేటు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పండరి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.. పేద విద్యార్ధులకు నాణ్యమైన విద్యనూ అందించాలనే ఉద్యేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 5000 వేల కోట్లు రూపాయలతో నూతన హంగులతో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో కూడిన విద్యనూ అందించేదుకు కృషి చేస్తుందని, మొదటి దశలో 28 స్కూల్ లను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా జుక్కల్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతంగా ఉండటంతో పేద ప్రజల పిల్లలకు ఉన్నత విద్య అందే విధంగా జుక్కల్ నియోజకవర్గం కు ఒక స్కూల్ కేటాయించాలని కోరారు. అందుకు గాను నిజాంసాగర్ మండల కేంద్రంలో స్కూల్ ఏర్పాటు చేసేంత స్థలం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ స్థలం 400 ఎకరాలు ఖాళీగా అందుబాటులో ఉందని తెలిపారు. దీంతో జుక్కల్ నియోజకవర్గం ప్రజల విన్నపాన్ని మన్నించి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు అద్వర్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ ను నిజాంసాగర్ మండలంలో ఏర్పాటు చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య,తదితరులు ఉన్నారు.

# ఏఏంసి చైర్మన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మోమిన్పేట్ మండల కాంగ్రెస్ నాయకులు



**అక్షరవిజేత,మోమిన్ పెట్ :** మర్పల్లి వ్యవసాయం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మహేందర్ రెడ్డి ని సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసిన మోమిన్పేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనుగారి నర్సింలు వినోద్ డి నర్సింలు ప్రశాంత్ మరియు ఎన్కేపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలకు గేమ్స్ మెటీరియల్ బహుకరణ



**అక్షరవిజేత,రఘునాథపల్లి :** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో10 తరగతి పూర్తి చేసిన 2003-04 బ్యాచ్ విద్యార్థి బృందం పాఠశాల అభివృద్ధిని విద్యార్థుల ప్రగతిని ఆకాంక్షిస్తూ రూ 16 వేల రూపాయల విలువకలిగిన ఆటల సామాగ్రిని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ భారత రవీందర్ కు అందజేశారు. ఆటల సామాగ్రి అందజేసిన పూర్వ విద్యార్థుల ప్రతినిధులలో పుప్పాల వేణు ,డి రాజశేఖర్ బండి శంకర్ జక్కుల శివ యాకుబ్ పాషా, బొడ్డు జంపన్న, గాదె సంజీవ లు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తొడ్పాటునందిస్తున్న పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు డా రవీందర్ అభినందిచారు. ఈ కార్యక్రమం లో ఫిజికల్ డైరెక్టర్ సోమన్న , ఉపాధ్యాయ బృందం మరియు సిఆర్పి శ్రీనివాస్ , నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# నీటిశుద్ధీకరణ యంత్రాన్ని బహుకరించిన స్టేట్ కాస్ సెల్ఫ్ ఆర్గనైజేషన్...



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు స్టేట్ కాస్ సెల్ఫ్ ఆర్గనైజేషన్ సంస్థ వాళ్ళు నీటిశుద్దీకరణ యంత్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన మండల విద్యాధికారి డి వెంకటేశం మాట్లాడుతూ నీటిశు ద్దీకరణ యంత్రం ద్వారా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు శుభ్రమైన త్రాగునీరు అందుబాటులోకి వచ్చిందని, దీనిని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలి అని సంస్థ యెక్క ప్రతినిధులను కోరి, వారికీ అభినందనలు తెలియజేశారు. నీటిశుద్దీకరణ యంత్ర ప్రారంభోత్సవానికి మండల విద్యాధికారి డి వెంకటేశంతో పాటు సంస్థ ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన డిసిసి అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి



**అక్షర విజేత నర్సంపేట/** ఖానాపూర్ గ్రామంలో రెడ్డి పెద్దరంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో అశోక్ నగర్ గ్రామానికి చెందిన ఎల్లబోయిన ఆంజనేయులు వెన్నెల, పిఎసిఎస్ సీఈఓ దంపతుల కూతురు శ్రీ వైష్ణవి శారీ ఫంక్షన్కు హాజరై ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు

ఈ కార్యక్రమలో అశోకనగర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్ది శ్రీనువాస్,మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మార్కెట్ డైరెక్టర్ గట్టి సారంగపని, మండలం ప్రధానకార్యదర్శి పోడుపుగంటి మధు, యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెమ్ ఎల్లగౌడ్ ఎస్ సి సెల్ మండలం అధ్యక్షులు జాడి అచ్చుత్,మాజి వార్డ్ నెంబర్ పొనుగోటి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు,మారం వెంకటరెడ్డి పల్స రమేష్,బొంపెల్లి అనిల్, బైరి స్వామి తదితరులుపాల్గొనరు.

# నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందాలి

**-ఐకేపీ కేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్**





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** జిల్లా కేంద్రంలోని రాయినిగూడెం ప్రాంతాల్లో వార్డు కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రి వర్యులు స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఐకేపీ దాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తోపాటు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ మరియు ఎమ్మార్వో శ్యాం సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడారు. రైతులు ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి కొని తేమ తాలు లేకుండా కేంద్రానికి తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో టీఎంసీ శ్వేత,సీవో సువర్ణ,ఐకెపి కేంద్రాల నిర్వాహకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు

# జ్ఞాన సుందర్ పైన చేసిన విమర్శలను కందూకూరి సోమన్న ఉపసంహరించుకోవాలి.

**-ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ వీర్జాల వేణు బలరాం**



**అక్షర విజేత సూర్యపేట్ ప్రతినిధి** కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జ్ఞాన సుందర్ మాల కులత్వం బయట పడిందని, జ్ఞానసుందర్ రాజకీయ జీవితాన్ని మాదిగలచే అంతం చేస్తామని చేసిన విమర్శల్లో అర్థం లేదు.

జ్ఞాన సుందర్ పుట్టుకకు మాలవాడైన ఆయన సేవలన్ని మాదిగలకే చేశాడనేది బహిరంగ రహస్యం.మాల మాదిగల ఐక్య ఉద్యామాలు చేసినవాడు. ఆయనకు కులం పిచ్చి లేదు, జనం పిచ్చి ఉంది.

మను వాద పార్టీ బిజెపికి మద్దతు ఇవ్వడం అంటే మనువాద రాజ్యాంగానికి మద్దతు ఇవ్వడం లాంటిదే. మను వాదం అంటే మాల మాదిగలు బడికి పోవద్దు గుడికి పోవద్దు అంటరాని వాడు బానిసగా జీవించాలనే నిభంధనలు ఆమోదించినట్లే. మను వాద సిద్ధాంతానికి మద్దతిచ్చిన మంద కృష్ణ మాలను మనువాదులుగా చిత్రీకరించడం సమంజసం కాదు.

ప్రపంచం అంబేద్కర్ జన్మదినోత్సవాన్ని జ్ఞాన దివస్ అని ప్రపంచం ప్రకటించారు. కాని మందకృష్ణ గారు అంబేద్కను కూడ తక్కువ చేసి మాట్లాడుతుండడం సహేతుకం కాదు. బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగం లోని 370 ఆర్టకల్ ను రద్దు చేసి జమ్ముకాశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తిని హక్కులను తీసివేసిన సంగతి మనకు తెలిసిందే.

అలాగే షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశం కూడ పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగంలోని 341ఆర్టికల్ కు సవరణ చేయాలని మేము కూడ డిమాండు చేస్తున్నాం. తెలుగు రాష్ట్రల్లో వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు అని మాలలు అంటున్నారు.

ఉత్తర భారతదేశంలో మెజారిటి రాష్ట్రాల్లో చమర్లు అంటే మాదిగలు వర్గీకరణ వద్దు అంటున్నారు. వీరంతా మనువాదులేనా?

మను వాద పార్టిలన్ని వర్గీకరణ అంశాన్ని బలపర్చాయి కాని దళితుల రాజ్యాధికారమే లక్ష్యంగా పుట్టిన పార్టి బహుజన సమాజ్ పార్టి (చమర్ మాదిగ కాన్సిరామ్ మాయవతి ) కృష్ణ మాదిగను దగ్గరికి కూడ రానీయలేదు. సమాజం ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాం.

కారంచేడులో మాదిగలను ఊచ కోత కోసినపుడు మాలలు ముందునిలబడి మాదిగలకు మద్దతు ఉద్యమం చేసి ఆనాటి ప్రభుత్వాన్ని గడగడలాడించారు. ఆనాటి కమ్మ ప్రభుత్వం మాల మాదిగలను విడగొట్టాలని కుట్రచేశారు. వర్గీకరణ ఉద్యమానికి కమ్మ తెలుగు దేశం పార్టి డబ్బు పెట్టుబడి పెట్టి మాలమాదిగల మధ్య విషబీజాలు నాటినారు.

ప్రధాని పార్లమెంటులో చట్టం చేయకుండా ద్వంద వైఖరి ద్వారా మాదిగల పై కపట ప్రేమను ప్రదర్శించారు. మోదిని ప్రశ్నించకుండా కేంద్రంలో అధికారంలో లేని కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అద్యక్షులు మల్లిఖార్జన ఖర్గేను, శ్రీమతి సోనియాగాంధిని రాహూల్ గాంధిలపై విమర్శలు చేయడం అర్థరహితం. బిజెపి దేశవ్యాప్తగంగా మాల మాదిగల పై, క్రిష్టియన్ ముస్లిమ్ల దాడులు చేస్తుంది. బిజెపిని బలపరుస్తున్న మందకృష్ణ నిజమైన మనువాది.మాలలు మనువాదులు కాదు మానవతా వాదులు. అంబేద్కర్ వాదులం సమాజానికి మార్గాన్ని ఇచ్చిన వాళ్ళం. బహుజన హితం కాంక్షించేవాళ్ళం దళితుల ఐక్యతను కొరుకునే వాళ్ళం. అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో లిఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ జంగం కరుణాకర్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సూర్యాపేట జిల్లా కో చైర్మన్ అశోద రవి కో చైర్మన్ కట్ట సైదులు కో చైర్మన్ కట్ల మురళి కో చైర్మన్ బోయిల్ల అఖిల్ చెవుల రాము పాకలపాటి సునీత తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న డాక్టర్ సునిల్ కుమార్

**-గతంలో కూడా పేదల డాక్టర్ గా, ఆపదలో కూడా నేనున్నానంటూ ముందుకొచ్చే మంచి మనసున్న వ్యక్తి డాక్టర్ సునీల్ కుమార్**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** ఆపదలో పేద బ్రాహ్మణరాలు వార్తను సోషల్ మీడియా చూసిన సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జ్యోతి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్ స్పందించి 10వేల రూపాయలను ఆమె కుమారుడు వంశీ కృష్ణమాచార్యులకు శుక్రవారం జిల్లా కేంద్రంలో అందించారు. దేవునికి సేవ చేసే పేద బ్రాహ్మణునికి, మానవ సేవ చేసే నారాయణుడు డాక్టర్ సునీల్ కుమార్ ఆర్థిక సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని బంధువులు డాక్టర్ సునీల్ కుమార్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

**-కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటన్నింటిని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి, రకరకాల కారణాలు చెబుతూ కాలం వెళ్లదీస్తుందని అన్నారు. మహిళలకు గృహ లక్ష్మీ పథకం కింద ఇస్తానున్న 2500 రూపాయలు ఏమైనవి అని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున 12 వేల పథకం ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలన్నారు. రకరకాల కారణాలు చెబుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కన పెడుతున్నారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ విషయంలో అనేక తప్పిదాలు చేసిందని అన్నారు. ప్రభుత్వం చేసిన తప్పిదాలకు బక్క రైతులు బలి అయిపోయారని ఆవేదన చెందారు.ఇప్పటికైనా రుణమాఫీ విషయంలో తగు జాగ్రత్త వహించి అందరికీ రుణమాఫీ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుబంధు పథకం ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలని నిలదీశారు. ఎవరి భూములు వారికి దక్కాలని ధరణిలో మార్పులు చేస్తామని ఇంతవరకు ఎందుకు చేయలేదని నిలదీశారు. ఈ విధంగా ప్రతి పథకం ఏదో ఒక వంక పేరుతోటి అమలు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. అంతేకాకుండా నిరుద్యోగ భృతి ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదు అన్నారు. అలాగే వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,దివ్యాంగులకు పెన్షన్ పథకాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి, రద్దీకి తగినట్లుగా బస్సులు పెంచకుండా ఆ పథకం నీరు కారే విధంగా చేస్తుందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ఇలాగే హామీలు అమలు కాకుండా కాలం గడిపితే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇచ్చిన హామీలన్నింటిని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, సూర్యాపేట పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాతా, కోశాధికారి జయమ్మ, భాస్కర్, జానయ్య, జలెందేర్, యేసు, ఎల్లమ్మ,పద్మ, అనసుర్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com